
## ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సహాయనిధి



**వలిగొండ ( ప్రతినిధి)-ప్రజా స్వేచ్ఛ**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలను అనారోగ్య సమయంలో ఆదుకుంటున్నదని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఎడబట్ల సుశీలకు రూ.60 వేల రూపాయలు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాలోజు రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోద అచ్చయ్య గ్రామశాఖ అధ్యక్షులు కాటం గణేష్ కునపూరి స్వామి రావుల బుచ్చిరెడ్డి దంతూరి శంకరయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

**-మట్టి గణపయ్య ప్రతిమలు పంపిణీ చేసిన గోల్డ్ మ్యాన్ విజయ్, రాహుల్ ప్రదీప్, తెల్ల హరికృష్ణ**



**కూకట్ పల్లి, -ప్రజా స్వేచ్ఛ**
పర్యావరణాన్ని పరిరక్షించేందుకు హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. కేపీహెచ్‌బీలోని భగ్యనగర్ కాలని, జీహెచ్ఎంసీ కార్యాలయంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన విగ్రహాల వలన, నీళ్లు కలుషితమై ఎన్నో జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని గోల్డ్ మ్యాన్ విజయ్ అన్నారు. మట్టి గణపయ్యను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని సీనియర్ రిపోర్టర్ రాహుల్ ప్రదీప్ పేర్కొన్నారు. అందరూ పర్యావరణహితమైన వినాయక చవితిని జరుపుకోవాలని తెల్ల హరికృష్ణ ఆకాంక్షించారు.

## వనపర్తి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**ఆర్.జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్లూరు**



**పెద్దమందడి/-ప్రజా స్వేచ్ఛ**
గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఈ సందర్భంగా జిల్లా, మండల, గ్రామ ప్రజలకు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి(బంగ్లా బాబు) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగణేష్ నవరాత్రులలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుఏర్పాట్లు చేసుకోవాలని, మండపాల దగ్గర షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుద్ధ కార్మికులు ఎప్పటికప్పుడు పరిసరాల్లో శుభ్రంగా పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మండపాల వద్దకు దారి ఏర్పాటు చేయాలని చిన్నపిల్లలకు, వృద్ధులకు, మండపాల వద్ద వద్ద ఎలాంటి ఇబ్బంది కలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మండప నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక చవితి పండుగ జరుపుకుంటున్న, రాష్ట్ర, వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల పరిధిలోని, అన్ని గ్రామాలా ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని, వినాయకుడి ఆశీస్సులు మీ కుటుంబానికి మీకు ఎల్లప్పుడూ ఉండాలని, ఈ పండుగ మీ జీవితంలో ఆనందం శ్రేయస్సు మరి శాంతిని తీసుకురావాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతోఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగాఉండాలని, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్. జగదీశ్వర్ రెడ్డి(బంగ్లా బాబు) ఒక ప్రకటనలో తెలిపారు.

### ఆర్ కృష్ణయ్య ను కలిసిన బంజారా సంఘం నాయకులు



**సూర్యాపేట-ప్రజా స్వేచ్ఛ**
సూర్యాపేట జిల్లా నుండి అల్ ఇండియా బంజారా సంఘం నాయకులు రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. క్రిష్ణయ ను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించడం జరిగింది కలిసిన వారిలో గూగులోతు వెంకన్న, డి.నాగు నాయక్ తదితరులు ఉన్నారు

# రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం వినాయక చవితి శుభాకాంక్షలు







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**- ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం కోసం ప్రార్థన**

**హైదరాబాద్ --ప్రజా స్వేచ్ఛ .**
తెలంగాణ ప్రజలందరికీ గణేష్ చతుర్థి శుభాకాంక్షలు చెబుతూ, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మరియు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తమ సందేశాలను అందించారు. వినాయకుడు అందరి జీవితాల్లోని అడ్డంకులను తొలగించి, ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని వారు కోరుకున్నారు. ఈ పండుగ రాష్ట్రంలో భక్తి శ్రద్ధలతో మరియు సురక్షితమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గణేష్ నవరాత్రులు అత్యంత వైభవంగా, శాంతియుతంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, గణపతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులకు సూచించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలని, వినాయక చవితి ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులకు ప్రభుత్వం తరఫున కీలకమైన సహాయాన్ని ప్రకటించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా మండపాల నిర్వాహకులకు ఆర్థిక భారం తగ్గించి, ఉత్సవాలను మరింత ఉత్సాహంగా జరుపుకోవడానికి వీలు కలుగుతుందని తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని ప్రముఖ రాజకీయ నాయకులు కూడా ప్రజలకు తమ శుభాకాంక్షలను తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి మరియు బండి సంజయ్, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు తదితరులు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం గణేష్ చతుర్థి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అట్టహాసంగా మొదలయ్యాయి. వేలాది గణేష్ విగ్రహాలు మండపాల్లో కొలువుదీరాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటున్నారు. ఈ తొమ్మిది రోజుల పాటు సాగే నవరాత్రులు తెలంగాణలో ఒక కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

# కొత్తకోట మండల గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**-పలుస శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు వనపర్తి**



**ప్రజా స్వేచ్ఛ కొత్తకోట/వనపర్తి జిల్లా ప్రతినిధి.**
వనపర్తి జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో కొత్తకోట మండల గౌడ సంఘం నూతన కమిటి ని మంగళవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గుంద్రాతి వామన్ గౌడ్, సలహాదారులు మాలపల్లి రామన్ గౌడ్, నరసింహ గౌడ్, మహదేవన్ గౌడ్ ఆధ్వర్యంలోనూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ పదవులు అధ్యక్షుడు: నాటెలి కృష్ణయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఆనంద్ గౌడ్(రాయినిపేట), పాలెం వెంకటయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి నరసింహ గౌడ్, కోశాధికారి ఇట్టే భాస్కర్ గౌడ్(దంతానూర్), గౌరవాధ్యక్షుడు గుంద్రాతి శ్రీనివాస్ గౌడ్ (ముమ్మలపల్లి), గౌరవ సలహాదారులు రవీందర్ గౌడ్(కానయపల్లి), ఆర్గనైజింగ్ సెక్రటరీలు జీవన్ గౌడ్(మీరాసిపల్లి), మధుసూదన్ గౌడ్(సంకిరెడ్డిపల్లి), వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కి రాఘవేందర్ గౌడ్(పామాపురం), జాయింట్ సెక్రటరీలునరేందర్ గౌడ్ (నిర్వెన్), చర్లపల్లి నరేంద్ర గౌడ్, చిన్న అంపన్న గౌడ్ (వడ్డేవాటా), యువజన విభాగం యూత్ ప్రెసిడెంట్ పుల్లయ్యగౌడ్(ముమ్మలపల్లి), ఉపాధ్యక్షుడు దిలీప్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దేవేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్ గౌడ్ (కానయపల్లి), జాయింట్ సెక్రటరీ మోహన్ గౌడ్, ఎన్నికైన కొత్త కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి, శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం జిల్లా నాయకులు నూతన కమిటీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి గౌడ సంఘం నాయకులు, పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: జైపాల్ రెడ్డి




**-ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్ ప్రతినిధి**
అల్మాస్ గూడ శ్లోక ది గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో ఇన్వెస్టి టూర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంజనశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, కో-ఆర్డినేటర్ మెర్జినా తదితరులు ఉత్సవాలకు హాజరై విద్యార్థి కేబినెట్ ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ బాధ్యతలు, క్రమశిక్షణ, నిబద్ధత, వినయం అవసరమని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు, ప్రతిష్ఠలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మందలపు సాయిబాబు చౌధరి ఆధ్వర్యంలో మట్టి గణపయ్య విగ్రహాల పంపిణి



**కూకట్ పల్లి, -ప్రజా స్వేచ్ఛ**
వినాయక చవితి వేడుకలను కాలుష్య రహితంగా నిర్వహించుకోవాలని కేపీహెచ్‌బీ 114 డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌధరి పేర్కొన్నారు. కేపీహెచ్‌బీ పరిధిలోని పలు కాలనీల్లో మట్టి గణపయ్య బొమ్మలను ఉచితంగా పంపిణీ చేశారు. బొమ్మలతో వ్రత విధానం పుస్తకాలను అందరికీ అందజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రజలను చైతన్య పర్చడానికి గత 15 సంవత్సరాలుగా మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు సాయిబాబు చౌధరి తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రేఖ, కాలనీవాసులు రామారావు, శ్రీరాం దయాకర్ రెడ్డి, సురేశ్ వర్మ, సాయిబాబ చౌధరి మిత్రమండలి పాల్గొన్నారు.

